Assembilies Of The Living Elohim (1. Tim 3:15) India presents............

హృదయాలోచనలు మనుష్యుని వశము, చక్కని ప్రత్యుత్తరమిచ్చుటకు యావె వలన కలుగును

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Editor & Publisher :
Bro. I$aac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph : 98493 85038

Regd. Monthly Newspaper
Postal Regd. No. H/APM/01/2009-2011
Valid upto 12/2011
Posted on 30th of Every Month
Annual Subscription Rs. 50/-
To :

VOLUME : 13 | TISHREI-CHESHVAN 5770 (SEPTEMBER 2010) | PAGES:4 | ISSUE 147

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

## పర్ణశాలల పండుగ

*- బ్రదర్ ఐజిక్ ఇ. కుసుమ*

పర్ణశాలల పండుగ బైబిలు క్యాలెండరు ప్రకారము 7వ నెలయైన ఏతనీమ్/టిష్రి 15 నుండి 22 వ తేదీ వరకూ జరుగును. లేవీ 23:39-44.

**లేవీ 23:39** : అయితే ఏడవ నెల పదునైదవ దినమున మీరు భూమిపంటను కూర్చుకొనగా ఏడు దినములు యావెకు పండుగ ఆచరింపవలెను. **మొదటి దినము విశ్రాంతిదినము, ఎనిమిదవ దినము విశ్రాంతిదినము.**

**లేవీ 23:40** : మీ ఎలోహీమైన యావె సన్నిధిని ఉత్సహించుచుండవలెను.

**లేవీ 23:41** : అట్లు మీరు యేటేటా ఏడు దినములు యావెకు పండుగగా ఆచరింపవలెను. ఇది మీ తరతరములలో నిత్యమైన కట్టడ.

**లేవీ 23:42** : వారిని పర్ణశాలలో నివసింపజేసితినని మీ జనులు యెరుగునట్లు ఏడు దినములు మీరు పర్ణశాలలో నివసింపవలెను.

### సంఖ్యా 29:12-40 - ఇది ఎనిమిది దినముల పండుగ

| | | | |
|---|---|---|---|
| సంఖ్యా 29:12 | మొదటి దినము | ఏతనీమ్ 15 | **(పండుగ విశ్రాంతిదినము)** |
| సంఖ్యా 29:17 | రెండవ దినము | ఏతనీమ్ 16 | |
| సంఖ్యా 29:20 | మూడవ దినము | ఏతనీమ్ 17 | |
| సంఖ్యా 29:22 | నాల్గవ దినము | ఏతనీమ్ 18 | |
| సంఖ్యా 29:26 | ఐదవ దినము | ఏతనీమ్ 19 | |
| సంఖ్యా 29:29 | ఆరవ దినము | ఏతనీమ్ 20 | |
| సంఖ్యా 29:32 | ఏడవ దినము | ఏతనీమ్ 21 | |
| సంఖ్యా 29:35 | ఎనిమిదవ దినము | ఏతనీమ్ 22 | **(పండుగ విశ్రాంతిదినము)** |

సంఖ్యా 29:35............... ఎనిమిదవ దినము వ్రతదినము.
ద్వితీ 16:11+14............... అందరితోనూ ఈ పండుగను ఆచరింపవలెను
ద్వితీ 16:10..................... మన స్వేచ్ఛార్పణలు యావెకు ఇవ్వవలెను
ద్వితీ 31:11..................... ధర్మశాస్త్రమును చదువవలెను.
ద్వితీ 31:12.....................ధర్మశాస్త్రమును వినిపించుటకు ప్రజలను పిలువవలెను.
జెఫన్యా 3:18..................యావె ప్రోగుచేయుచున్నాడు, మనము అందులో ఉండవలెను.
నెహెమ్యా 8:17............... మనము పర్ణశాలలో నివసింపవలెను.
జెకర్యా 14:18,19.............పర్ణశాలలకు రానియెడల శిక్ష ఉంది సుమా!
యెషయా 29:1.............. పండుగలను ఆచరించుట జ్ఞాపకము చేసికొనుము
కీర్తనలు 42:4................సంతోషించి, ఉత్సహించి ఆరాధించే సమయము
నహూము 1:15...............పండుగలను ఆచరించి మ్రొక్కుబడులను చెల్లించవలెను.
యోహాను 7:2................యషువ ఆచరించెను
అ॥కార్య 18:21............... ఇంగ్లీష్ బైబిల్లో చదవండి. తెలుగు బైబిలులో ఈ వాక్యం లేదు.

ఇది మనకు ప్రతీ సంవత్సరము సెప్టెంబర్ లేక అక్టోబర్ నెలలలో వచ్చును. పస్కాపండుగ మెస్సీయ మరణదినమైతే పర్ణశాలలపండుగ ఆయన జన్మదినము. ప్రపంచంలోని బోధకులందరూ మెస్సీయ $33^{1/2}$ సం॥లు ఈ లోకంలో జీవించాడనీ, రమారమి 30 సం॥రాల వయస్సులో ఆయన బాప్తీస్మం పొందాడనీ (లూకా 3:33), $3^{1/2}$ సం॥రాలు మాత్రమే ఆయన సేవ చేసాడనీ చెపుతారు. గనుక ఆయన జన్మదినమునకు మరణమునకు మధ్యగల కాలము 6 నెలలైయుండాలి.అట్టి లెక్క బైబిలు క్యాలెండరు ద్వారా సరిపోతుంది. మొదటి నెల నీసాన్ 14వ తేదీ ఆయన మరణదినము. 7వ నెల ఏతనీమ్ 15వ తేదీ ఆయన జన్మదినము. గనుక 1/2 సంవత్సరము లేక 6నెలలు గ్యాప్ సరిపోతుంది. అదే అబద్దబోధకుల లెక్క ప్రకారం అయితే డిశెంబర్ 25 ఆయన పుట్టినదినమైతే జనవరి 25, ఫిబ్రవరి 25, మార్చి 25, ఏప్రిల్ 25, మే 25, జూన్ 25, గుడ్‌ఫ్రైడే రావాలి. అప్పుడు 6 నెలలు సరిపోతాయి. మీ జీవితకాలంలో ఎప్పుడైనా గుడ్‌ఫ్రైడే జూన్ 25న వచ్చిందా? గనుక అబద్ధికులు అటులనే దొంగల్లా ఋజువు అవ్వుతూ ఉంటారు. **క్రిస్మస్‌కి** డిశెంబర్ 25 తారీఖు చూపిస్తున్నారు. **గుడ్‌ఫ్రైడేకు** మాత్రము వారమును ఖరారు చేస్తున్నారు, గాని ఖచ్చితమైన తారీఖును చూపించుటలేరు. ఇది పచ్చి మోసం అని తెలిసినా స్థిరంగా దానిలోనే ఉంటున్నారు. స్థిరమైన వాక్యం వీరికి అవసరంలెద్దు గాని అస్థిరమైన ఆచారంలో స్థిరంగా పాతుకుపోయారు.

బైబిల్లో అసలు ఏమేమి పండుగలు ఉన్నాయి, అవి ఎప్పుడెప్పుడు వస్తాయి, వాటిని మనం ఎందుకు చెయ్యాలి అనే విషయాలు తెలుసుకోవాలంటే లేవీ 23వ అధ్యాయం చదవండి. అటులనే దొంగ బోధకులు చేసే పండుగలు బైబిల్లో ఎక్కడ వ్రాయబడినవో వాళ్ళనే అడిగి తెలుసుకోండి. తారీఖులతో సహా వాళ్ళనే బైబిల్లో చూపించమని అడగండి.

1. జనవరి 1 క్రొత్త సంవత్సరమును బైబిల్లో చూపించమనండి.
2. గుడ్‌ఫ్రైడేకి వాక్యములు చూపించమనండి.
3. ఈస్టర్ సన్‌డేకి వాక్యములు చూపించమనండి.
4. క్రిస్మస్‌కి వాక్యములు చూపించమనండి.
5. లెంటు దినాలకి వాక్యాలు చూపించమనండి.
6. అపోస్తలులు+మెస్సీయ ఏమేమి పండుగలు ఆచరించారో చూపించమనండి
7. ఏ ఏ పండుగ ఎందునిమిత్తం చేయాలో అడగండి.
8. పండుగలు లేవు అనే దొంగ బోధకులను ఎక్కడలేవో రిఫరెన్సులు చూపించమని అడగండి.

నేను B.Th., నేను B.D., నేను M.Th., నేను M.D., నేను D.D.,అని డప్పాలు కొట్టుకుంటున్న పట్టా పాస్టర్లను నిలదీసి అడగండి. విశ్రాంతిదినం ఏది అని ఒక పెద్ద పాస్టరును అడిగితే ఆదివారం అన్నాడు. దానికి అతడు చూపించిన రిఫరెన్సు లేవీ 23:39 మొదటిదినము విశ్రాంతిదినము ఎనిమిదవదినము విశ్రాంతిదినము. చూడండి ఈ వాక్యం మొదటి దినం ఆదివారం ఎనిమిదవదినం కూడా ఆదివారమే గనుక ఆదివారం విశ్రాంతిదినం అన్నాడు.

సరే! ఒకసారి **మత్తయి 28:1 తియ్యమన్నాను. విశ్రాంతిదినము గడిచిపోయిన తరువాత ఆదివారమున,** ఇప్పుడు విశ్రాంతిదినం ఏది అని అడిగితే నోరుమూసుకున్నాడు. లేవీ 23:29లో చెప్పిన మొదటిదినమైన విశ్రాంతిదినం, ఎనిమిదవదినం విశ్రాంతిదినం అనేది పర్ణశాలలపండుగ మొదటిదినమైన **15**వ తేదీ మరియు ఆఖరి దినమైన **22**వ తేదీ. (**15**,16,17,18,19,20,21,**22**) చాలా మంది డిగ్రీ బోధకులకు, డిగ్రీలేని బోధకులకు ఎన్ని విశ్రాంతిదినాలు ఉన్నాయో కూడా తెలియదు. ఎక్కడైనా విశ్రాంతిదినం అని కనబడితే అది షబ్బాతు/శనివారం అనే అనుకుంటున్నారు. కొంతమంది మరీ దౌర్భాగ్యులు ఉన్నారు. వాళ్ళకి **విశ్రాంతికి-విశ్రాంతిదినానికీ** తేడా తెలియడంలేదు.

1. **వారపు విశ్రాంతిదినం (సబ్బాతు/శనివారం)** లేవీ 23:3 మత్తయి 24:20, హెబ్రీ 4:9
2. **పస్కా** నిర్గమ 13:10, లూకా 2:41, 1కొరింథీ 5:7,8,
3. **పులియని రొట్టెల పండుగ (15,16,17,18,19,20,21)** లేవీ 23:6-8 అ॥కార్య 12:3, 20:6, 1కొరింథీ 5:8,
4. **వారముల పండుగ** అ॥కార్య 2:1, 20:16, 1కొరింథీ 16:9
5. **జ్ఞాపకార్థ శృంగధ్వని విశ్రాంతిదినం** 2 థెస్స 4:16, లేవీ 23:26-32
6. **పాపప్రాయశ్చితార్థ దినము** అ॥కార్య 27:9,లేవీ 23:26-32
7. **పర్ణశాలల పండుగ. 2 విశ్రాంతిదినములు (15,16,17,18,19,20,21,22)** యోహాను 7:2-14,37 లేవీ 23:33-35, 39-44 అ॥కార్య 18:21 ఇంగ్లీష్ బైబిల్లో చదవండి. **15 వ తారీఖు మరియు 22 వ తారీఖు రెండు విశ్రాంతిదినములు**
8. **నెలపొడుపు** సంఖ్యా 10:10, కొలస్సీ 2:16,17

వీటన్నిటిని గూర్చి లేవీ 23వ అధ్యాయంలో చదవండి, లేఖనాలను పరిశీలించండి. **సమస్తమును పరీక్షించి మేలైన దానిని చేపట్టండి.** పరిపూర్ణమైన దానిని గ్రహించి అపరిపూర్ణమైన దానిని వదిలేయండి. సత్యమును తెలుసుకొని ఆచారమును వదలండి, స్వతంత్రులై సంస్థ బోధలను సంస్థలను వదలి బయటకు రండి.

ఇప్పుడు ప్రతీవాడూ ముఖ్యంగా బోధకుడనేవాడు పైకి ఎదిగిపోవాలని చూచేవాడే గాని క్రిందికి దిగి రావడానికి ఎవడూ యిష్టపడడంలేదు. కాని బైబిలులోని భక్తులంతా ఉన్నతస్థితి నుండి క్రిందిస్థితికి దిగివచ్చారు.

***1. యషువ మెస్సీయ తన అత్యున్నత స్థితివదిలి క్రిందికి వచ్చాడు.***
***2. మోషే రాజభోగములను వదిలి యావె ప్రజలతో నిందలు అనుభవించడానికి వచ్చాడు.***
***3. అపోస్తలులంతా సర్వమూ వదిలి వట్టిచేతులతో వచ్చారు.***
***4. సౌలు తన స్థితిగతులు మార్చుకుని నానా బాధలు పడడానికి మెస్సీయ సువార్తను తీసుకొనివచ్చాడు.***
***5. విశ్వాసవీరులందరూ హెబ్రీ 11వ అధ్యాయంలో ఉన్నారు చదవండి.***

## యషువ -మీరు కూడా వెళ్ళిపోవలెననియున్నారా?

**యెహోషువ 24:15**

**పల్లవి:** మీరెవరిని సేవింపగోరిన
మీరందరూ ఎటుపోయిన
నేనును, నా యింటివారును
యావెనే సేవించెదమ్
నేనును, నా యింటివారును
యావెనే స్తుతియించెదమ్ ॥మీరెవరిని॥

1\. యావె బిడ్డలే నా గురి
యావె బిడ్డలే నా సిరి
యావె నామంలో ఉన్నంత మాత్రం:
యావె వారు కాదుగదా!
యావె వారు కాలేరుగా! ॥మీరెవరిని॥

2\. యావె నామంలో బాధకులు మీరు
యావె నామంలో శోధకులు మీరు
యావె నామంలో ఉన్నంత మాత్రం:
యావె వారు కాదుగదా!
యావె వారు కాలేరుగా! ॥మీరెవరిని॥

3\. యావె ఆత్మ కలిసిన వాడే
యావె కోసం నిలబడతాడు
యావె నామంలో ఉన్నంత మాత్రం:
యావె వారు కాదుగదా!
యావె వారు కాలేరుగా! ॥మీరెవరిని॥

4\. యావెను ఎరిగినవాడే
యావె బిడ్డను ఎరిగినవాడు
యావె నామంలో ఉన్నంత మాత్రం:
యావె వారు కాదుగదా!
యావె వారు కాలేరుగా! ॥మీరెవరిని॥

*రచన, స్వరకల్పన.: బ్రదర్ ఐజిక్ ఇ. కుసుమ*

వీరందరూ పదవులకోసం, ఉన్నత స్థాయికోసం, లేదా సంస్థలలో సూపర్‌వైజర్ పదవులకోసం ప్రాకులాడలేదు. కేవలం డబ్బుకోసం లేక బ్రతకలేని స్థితికోసం లేక లగ్జరీ అనుభవించడంకోసం అబద్ధికులతో రాజీపడలేదు. నాశనమయ్యే వస్తువులను ఆశించి, క్షయమైన ఆహారం కోసం వారు పాటుపడలేదు. పొట్టకూటికి ఐగుప్తీయులకును అష్షూరీయులకును లోబడియున్నాము వి॥వా 5:6 అని ఇశ్రాయేలీయులు బ్రతికినట్టు సంస్థలలో అమ్ముడుపోలేదు. కళ్ళ ఎదుట బాహాటంగా పాపం కనిపిస్తున్నా ఖండించలేని బ్రతుకు వారు బ్రతకలేదు. ఈ లోకంలో అందరిచేతా మంచివారనిపించుకోవడం కోసం నటించలేదు, పాపాన్ని ఎదిరించడంలో రక్తం కారునంతగా వారు పోరాడారు. హెబ్రీ 12:4.

టిప్ టాప్‌గా డ్రస్ వేసుకోవడం, వేశ్యలా తియ్యగా మాట్లాడటం, యాక్టర్‌లా నటించడం, దొంగలా జారుకోవడం కాదు. అధికారంతో ఆయన వాక్యాన్ని బోధించడం, స్వతంత్రులై జీవించడం (సంస్థల్లో ఉండే మీకు స్వతంత్రత ఎక్కడ?) నేర్చుకోండి. సంస్థలన్నీ సాతాను అధికారం క్రింద ఉన్నాయి. రండి నేను వాక్యం ద్వారా ఋజువు చేస్తాను. సంస్థ నడిపేవాడే సాతాను సంబంధి. వాడి క్రిందనున్న సూపర్‌వైజర్, మేనేజర్ సాతాను సంబంధులు కారా? సంస్థానాధిపతిని కాదని స్వంతంగా లేక వాక్యప్రకారంగా మీరేమి చేయగలరు? మీకు స్వాతంత్ర్యత ఎక్కడుంది? వాడికి వ్యతిరేకంగా మీరు చేసిచూపండి, మీ పోస్ట్ ఊస్ట్ అయ్యిపోతుంది మీ బ్రతుకు లాస్ట్ అయ్యిపోతుంది. సాంస్థానాధిపతి సాతాను. స్వాతంత్ర్యత యివ్వడు.

1. సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును.............................................. యోహాను 8:32
2. సర్వాధికారియొక్క ఆత్మ యెక్కడ ఉండునో అక్కడ స్వాతంత్ర్యము ఉండును.................. 2కొరింథీ 3:17

బానిస బ్రతుకు బ్రతుకుతూ నాకేమీ లోటులేదనుకుంటున్నావేమో! ఇక్కడ నీకు లోటు ఎలా లేదో అటులనే అక్కడ (పరలోకంలో) నీకు చోటులేదని గ్రహించు. సంస్థలో డబ్బుకోసం, హోదాకోసం స్థిరపడడంకాదు వాక్యంలో స్థిరపడడం నేర్చుకోండి. స్థిరమైన ఆయన పునాది మీద (సంస్థ తప్పుడు పునాదిమీద కాదు) నిలబడడం నేర్చుకోండి. అమెరికా లేక జర్మనీ చూసి ఆనందపడిపోవద్దు, ఎన్నో దేశాలు తిరుగుతున్న దేశదిమ్మరి (యోబు 1:7) నాకు తెలుసు. సర్వలోకమును మోసపుచ్చుచున్న సాతాను (ప్రకటన 12:9) సిద్ధాంతాలు ముందు తెలుసుకో. వాడి బంధకాలనుండి ముందు బయటపడండి. ధనవంతుల పక్షాన కాదు చేరవలసినది, యావె వాక్కు పక్షముగా ఉండాలి. దేశాలు ఏమి చూస్తావులే అసలు దేశంకోసం(పరలోకం) ఆలోచించు.

### యావె యొక్క నియామక కాలములు: (లేవీ 23వ అధ్యాయము, యోబు 24:1)

| | | | |
|---|---|---|---|
| 1. | వారపు విశ్రాంతి దినము | ఏడవ దినము | లేవీ 23:3 |
| 2. | పస్కా పండుగ | 1 నెల 14వ తేదీ | లేవీ 23:5 |
| 3. | పులియని రొట్టెల పండుగ | 1 నెల 15-21 | లేవీ 23:6-8 |
| 4. | వారముల పండుగ | 3వ నెలలో ఒకరోజు | లేవీ 23:9-22 |
| 5. | జ్ఞాపకార్థ శృంగధ్వని పండుగ | 7వనెల 1వతేదీ | లేవీ 23:23-25 |
| 6. | పాపప్రాయశ్చితార్థ దినము | 7వ నెల 10వ తేదీ | లేవీ 23:26-32 |
| 7. | పర్ణశాలల పండుగ | 7వ నెల 15-21 | లేవీ 23:33-44 |
| 8. | అంత్యమహాదినము | 7వ నెల 22వ తేదీ | లేవీ 23:36 |

ఈ పై పండుగలు మీకు వివరంగా తెలియాలంటే బైబిలు క్యాలెండరు తప్పక మీకు అవసరం. మనం అనుసరించే క్యాలెండరుకీ–బైబిలు క్యాలెండరుకీ చాలా వ్యత్యాసం ఉంది. బోధకులు వాక్యమును వక్రీకరించడానికి గల కారణం బైబిలు క్యాలెండర్ తెలియకపోవడమే.

| బైబిల్ నెలలు | దినములు | రిఫరెన్సు | ప్రపంచ క్యాలెండర్ |
|---|---|---|---|
| నీసాన్/అబీబ్ | 30 | ఎస్తేరు 3:7 | మార్చి-ఏప్రిల్ |
| జీఫ్/ఇయ్యార్ | 29 | 1రాజులు 6:1 | ఏప్రిల్-మే |
| సీవాన్ | 30 | ఎస్తేరు 8:9 | మే-జూన్ |
| తమ్మూజ్ | 29 | జెకర్యా 8:19 | జూన్-జూలై |
| అవ్ | 30 | యిర్మీయా 52:12 | జూలై-అగస్ట్ |
| ఏలూల్ | 29 | నెహెమ్యా 6:15 | ఆగస్ట్-సెప్టెంబర్ |
| ఏతనీమ్/టిష్రీ | 30 | 1రాజులు 8:2 | సెప్టెంబర్-అక్టోబర్ |
| బూల్/మార్హెసెవాన్ | 29 | 1రాజులు 6:38 | అక్టోబర్-నవంబర్ |
| కిస్లేవ్ | 30 | జెకర్యా 1:7 | నవంబర్-డిశెంబర్ |
| టెబెత్ | 29 | ఎస్తేరు 2:16 | డిశెంబర్-జనవరి |
| శెబాట్ | 30 | జెకర్యా 1:7 | జనవరి-ఫిబ్రవరి |
| ఆదార్ | 29 | ఎస్తేరు 3:13 | ఫిబ్రవరి-మార్చి |

పండుగలు అనేవి పరమతండ్రియైన యావె ఆజ్ఞాపించినవి లేవీ 23వ అధ్యాయం చూడండి. అవి యావె పండుగలు. అవి మానవులనుండి గాని మానవ ఆచారమునుండి గాని వచ్చినవి కావు. పారంపర్యమైనవి అసలే కావు.

### బైబిలులోని యావె పండుగలు–క్రొత్తనిబంధనలో ఆచరించినవి:

| | |
|---|---|
| **1. పస్కా పండుగ** | మెస్సీయ మరణ దినమునకు సాదృశ్యం. రొట్టె–ద్రాక్షారసం తీసుకుంటూ పాదప్రక్షాళనతో ఆచరించవలసిన పండుగ. నిర్గమ 13:10, లూకా 2:41, 1కొరింథీ 5:7,8, మత్తయి 26:1–30, మార్కు 14:1–25, లూకా 22:1–23, యోహాను 12:1,13:1–35, అ॥కార్య 12:4, 20:6, 1కొరింథీ 11:23–31, లేవీ 23:5 |
| **2. పులియని రొట్టెల పండుగ** | పులిపిండి లేనీ ఆత్మీయ జీవితంను గూర్చి ఇది తెలియపరుస్తున్న పండుగ. అ॥కార్య 12:3, 20:6, 1కొరింథీ 5:8, లేవీ 23:6–8 |
| **3. వారముల పండుగ** | (పెంతెకోస్తు పండుగ) అపోస్తలులంతా ఆచరించిన పండుగ ఇది. సౌలు ఈ పండుగకు త్వరపడుచూ యరూషలేమునకు వెళ్ళుచున్నట్లు చూడగలము. అ॥కార్య 2:1, 20:16, 1కొరింథీ 16:9 |
| **4. జ్ఞాపకార్థ శృంగధ్వని పండుగ** | ఇది మెస్సీయ రెండవ రాకడను తెలియజేయు పండుగ. లేవీ 23:26–32, 2థెస్స 4:16, |
| **5. పాపప్రాయశ్చిత్తార్థ దినము** | మెస్సీయ రక్తం ద్వారా మన పాపప్రాయశిత్తార్థమును తెలియజేయు పండుగ లేవీ 23:26–32, అ॥కార్య 27:9, |
| **6. పర్ణశాలల పండుగ** | (గుడారముల పండుగ) అ॥కార్య 18:21 ఇంగ్లిష్ బైబిల్లో చదవండి. తెలుగు బైబిలులో ఈ వాక్యం లేదు. మెస్సీయ జన్మదినమును సూచిస్తుంది. లేవీ 23:33–35, 39–44, యోహాను 7:2–14,37 |
| **7. అంత్యదినమైన మహాదినము** | ఇది రాబోయే తీర్పుదినమునకు సాదృశ్యమైయున్న దినము. లేవీ 23:36+39, యోహాను 7:37. |
| **8. వారపు విశ్రాంతిదినము** | మెస్సీయ, అపోస్తలులు ఆచరించారు. లేవీ 23:3 మత్తయి 24:20, హెబ్రీ 4:9 |
| **9. నెలపొడుపు దినము** | ఆచరించమని వ్రాయబడింది. సంఖ్యా 10:10, యెషయా 66:23, కొలస్సీ 2:16,17 |

ఈ మధ్యకాలంలో కొంతమంది బోధకులు వాళ్ళు చేసేది తప్పు అని గ్రహించి నెమ్మది నెమ్మదిగా పర్ణశాలల పండుగ అనీ గుడారాల పండుగలనీ ప్రజలకు తెలియపరుస్తున్నారు కాని వారు కాలములను గుర్తెరుగక కాలము కాని సమయములలో వాటిని ఆచరిస్తున్నారు. ఇది కూడా ఒకరకమైన మోసమే. బైబిల్లో యరోబాము అనే ఒకరాజు ప్రజలను మోసం చెయ్యడానికి రెండు దేవాలయములు కట్టించి, వాటిలో అన్ని సదుపాయాలు అమిర్చి ప్రజలను సత్యమును తెలుసుకోకుండా బంధించాడు. సత్యసంబంధులు సంతోషించేలా వీళ్ళు సంతోషించాలి అన్నట్లు పర్ణశాలల పండుగ 7వనెల 15వతేదీన అయితే ఈ పండుగను 8వనెల 15వ తేదీకి మార్చి ఆచరింపచేసాడు 1రాజులు 12:32, ఇలాంటి డూప్లికేట్‌గాళ్ళే ఈ సంస్థ అధిపతులు, ఏదో వేదాంత కళాశాలలో డిగ్రీ చేసాను/చేస్తున్నాను అంటూ చాలా మంది నాకు తగులుతూ ఉంటారు. అందులో ఒకడు ఒకసారి నాతో మాట్లాడుతూ "బ్రదర్ ఐజక్! క్రొత్త నిబంధన క్రైస్తవులది పాతనిబంధన యూదులది. మీరు పాతనిబంధన మాట్లాడుతున్నారు అది కేవలం యూదులది" అన్నాడు. నీవు అడిగిన మాట నాకు బైబిల్లో చూపించు అన్నాను. వెంటనే యిర్మీయా 31:31+ హెబ్రీ 8:8 చదవమన్నాడు, చదివాను. అక్కడ అలా లేదే? అన్నాను. ఇశ్రాయేలు వారితోను యూదావారితోను క్రొత్తనిబంధన చేసాడు. నీవు ఇశ్రాయేలీయుడవా లేక యూదుడవా? అని అడిగితే నోరు ఎత్తడు. అయ్యగారు D.D అంటే Doctor of Divinity నా వెర్షన్‌లో D.D అంటే Dumb Dog అంటే మూగకుక్క (యెషయా 56:10,11) అంటే వీళ్ళకి తినడానికి నోరుందిగాని మొరగడానికి/సత్యాన్ని చెప్పడానికి నోరులేదు. అలా పెద్ద పెద్ద వాళ్ళుగా (వాక్యం ఏమీ తెలియకపోయినా) ప్రజలదగ్గర నటిస్తూ బ్రతికేస్తున్నారు.

మెస్సీయ యూదుడు, అపోస్తలులు యూదుల, యావోక్తులు యూదులవి, క్రొత్తనిబంధన యూదులది, బైబిలంతా యూదులది, రక్షణ యూదులలో నండి వచ్చినది. ఈ సోదెగాళ్ళకు ఇవి తెలియవు. B.D.,D.D.,M.D., లు మాత్రం సంపాదించారు. ఇండియాలో 300 బైబిలు కాలేజీలు ఉన్నాయి. ఇవన్నీ పెద్ద వ్యాపార సంస్థలు. సత్యాన్ని చెప్పవుగాని సోదె మాత్రం బాగానే నేర్పుతున్నాయి. అన్యజనులు యూదుల చెంగు పట్టుకొని వెళ్ళాలని ఉంది జెకర్యా 8:23. విశ్రాంతిదినం అంటే అది యూదులది అంటారు. పండుగలు అంటే అవి యూదులవి అంటారు. రక్షకుడు ఎవరు? యూదుడు కాదా? బైబిలు ఎవరిది? యూదులది కాదా? "క్రైస్తవుడు" అనే పదం ఎలా వచ్చిందో చెప్పమన్నాను. ఆ థియాలజిస్ట్‌ని. మాట్లాడడు. మరి అతడు చేసిన థియాలజీ ఏమిటో? లేక డబ్బుపెట్టి కొని తెచ్చుకున్నాడేమో D.D.,డిగ్రీ. బైబిలు క్యాలెండరు తెలుసా? అది యిప్పుడు అమలులో ఉందా లేదా? అని అడిగితే సమాధానం రాలేదు. ఒరిజినల్ బైబిలు తెలుసా? అంటే సమాధానం లేదు.

గనుక ప్రియ పాఠకులారా! పెద్ద పెద్ద బోధకులను నిలదీసి అడగండి. వారి నిజస్వరూపం మీకే తెలుస్తుంది. సరుకు లేదుగాని షోకు మాత్రం ఎక్కువగానే ఉంది బోధకుల దగ్గర. అంగీలు తొడుక్కోవడం, రెవరెండ్ అని పిలిపించుకోవడం అంతా వట్టి నటన. ఇంకో థియాలజిస్ట్ అంటాడు "మీ ఆధారాలు మీకున్నాయి, మా ఆధారాలు మాకున్నాయి. ఎవరికీ ఆధారాలు లేకుండా ఎవరూ ఏమీ వ్రాయలేరు, బోధించలేరు. మిమ్మల్ని మేము తప్పు అనలేము మమ్మల్ని మీరు తప్పు అనలేరు." ఇలా మాట్లాడే రకాలు మహా దొంగలు. వీళ్ళకి తెలిసినా కప్పిపుచ్చుతారు. విశ్వాసులను తియ్యటి మాటలతో దారి తప్పిస్తారు. రాజకీయం, యుక్తి, కుయుక్తి ఆత్మ వీళ్ళలో ఉంటుంది. వాదానికి రాలేరు, వస్తే ఓడిపోతారు అని వాళ్ళకి తెలుసు, అందుకే అలా స్లిప్ అయిపోతారు. రెండు సత్యాలు ఎప్పుడూ వివాదపడవు.

ఆఖరిగా, పర్ణశాలల పండుగ ఈ సంవత్సరము సెప్టెంబర్ 23 నుండి 30 వరకూ జరుగును గనుక ఎక్కడివారు అక్కడే ఈ పండుగను జరిపించుకోండి. అనేకమైన ప్రదేశాలలో పండుగ జరిగినప్పుడు అనేకమంది తెలుసుకుంటారు. పండుగలకు అందరూ ఒకేచోటికి రావాలనే నియమము ఏమీ లేదు. అలా అనుకుంటే ప్రపంచంలో ఉన్నవారంతా యరూషలేము వెళ్ళాలి. ఇండియాలో యరూషలేము లేదు. అపోస్తలుడైన సౌలు మరియు కొద్దిమంది పులియని రొట్టెల పండుగను త్రోయలో ఆచరించారు అ॥కార్య 20:5,6. బైబిల్లో ఉన్న అనేక సమాజాలు వారి వారి స్థానాల్లోనే పండుగలు ఆచరించారు. గనుక అందరూ ఒకే చోటికి రావాలి అనేది అబద్దపు బోధ. అట్టి అబద్ధికులకు/అబద్ధబోధలకు దూరంగా ఉండండి. వాటిని వాక్యఖడ్గంతో ఖండించండి. అందరికీ షలోం.

# రాజీపడని ఏలియా ప్రవక్త

–బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

బైబిల్లో చాలామంది ప్రవక్తలున్నప్పటికీ ఏలియా లాంటి ప్రవక్త లేనేలేడని చెప్పవచ్చు. యావె విషయంలో రోషము, మహా రోషము గల ప్రవక్త. రాజులను రాజ్యాధికారములను కూడా ధిక్కరించి అగ్ని దింపిన ప్రవక్త. చావుకి భయపడలేదు, గాని తన మీదకి ఎవడు వచ్చినా చావుతో చెలగాటం ఆడినట్లే ఋజువుపరిచాడు. ఎవడైతే ఏలియాని పట్టుకోమని చెప్పి జనాన్ని పంపించాడో వాడినే ధైర్యంగా కలిసి యావె వర్తమానం ప్రకటించిన గొప్ప ధైర్యశాలి. రాజులను నిలువెల్లా యావె వాక్యంతో చీరివేసిన రారాజుయొక్క జనుడు ఏలియా. నువ్వా? నేనా? నా ఎలోహీం గొప్పవాడా? లేక మీ దేవతలు గొప్పవారా? తేల్చుకుందాం రండి అని సవాలు చేసి తుత్తునియలుగా, ముక్కముక్కలుగా దొంగబోధకులను నరికి వేసిన నరుడు ఏలియా. అవిశ్వాసం, అపజయం ఎరుగని యావెజనుడు ఏలియా. మనలాంటి స్వభావం గల మనుష్యుడే ఏలియా అయినా వర్షింపవద్దని ప్రార్థించగా వర్షం రాకుండా చేసాడు యావె. ఏలియా వర్తమానం చెపితే రాజు మూతిముడుచుకొని మంచం ఎక్కేవాడు. నరికివేద్దామా పొడిచివేద్దామా చంపివేద్దామా అని కుట్రలు పన్నిన వారు కూడా ఏలియా ముందు యావె యొక్క కోపోద్రేకానికి గురై చావును, కఠినమైన శిక్షను అనుభవించేవారు. అవిశ్వాసియైన తన సేవకుడు పోయి 7 మారులు చూడు అనేమాటతో విశ్వాసిగా మారినాడు. సమీపించడానికే భయపడేలాంటి ఉగ్రత కలిగిన యావెసేవకుడు ఏలియా. ఆహారం కొరకు, పానీయం కొరకు ఏలియా ఎప్పుడూ యావెను అడగలేదు గాని, యావెయే ఏలియాకి అనుగ్రహించేవాడు. తనకి ఆహారం ఎక్కడ ఎక్కడ అమర్చి ఉంచాడో ఏలియాకి తెలుసు. రౌడీ రాజ్యాలను యావె వాక్కుతో గజ గజలాడించిన శక్తి గల యావెజనుడు ఏలియా. ప్రజలతో సంబంధం లేదు. ప్రభుత్వంతో సంబంధం లేదు. సర్వాధికారితోనే తన బంధం తన సంబంధం. వేరే ఏ బంధానికి తను ఇష్టపడలేదు. రాజీలేని జీవితం, రారాజుతోనే తన జీవితం అమర్చుకున్నాడు. చనిపోయిన వారిని లేపాడు. మాటతో రోగాలను పోగొట్టేవాడు. వినయ మనస్కులను దీవించాడు. ఎగతాళి చేసిన మూర్ఖులను ఏరిపారేశాడు. చెత్తగాళ్ళ చందాలకోసం, కానుకలకోసం ఎదురుచూడలేదు. తన రోషం, తన బాధ, తన బోధ వేరు. ప్రాణం కాపాడుకోమని తన దాసునితో చెప్పాడే గాని (1రాజులు 19:3) ఏకోశంలోనూ తను పిరికివాడు కాదు లేక ప్రాణాన్ని కాపాడుకోవడానికి పారిపోయిన రకమూ కాదు. అక్కడ జరిగిన విషయం, ఆయన ఆత్మ కలిగిన వారికే తెలుసు గాని మిగతా వారికి తెలియదు. ఎలోహీంపై పరిపూర్ణ ప్రేమ కలిగిన ఏ సేవకుడూ ప్రాణాన్ని ప్రేమించుకోడు. ఆహాబును దర్శించుమని యావె వాక్కు ఏలియాకు రాగానే (1రాజులు 18:1) ఆహాబు ఎంత దుర్మార్గుడైన (10వ వచనం) ఏలియా ఆహాబును దర్శించాడు. 15వ వచనం, అలాగే భయపడక వారితో దిగి వెళ్ళుమని సెలవివ్వగా(2రాజులు 1:15) ఏలియా వెళ్ళాడు. యెజెబేలు విషయంలో యావె ఆత్మ ఆ సమయంలో ఏలియాతో మాట్లాడలేనందున తను వెంటనే సమాధానమివ్వలేదు గాని 1రాజులు 21:23లో యెజెబేలును గూర్చి వర్తమానం ప్రకటించాడు. 2రాజులు 9:37 లో అది జరిగినది.

ఎంతసేపూ ఏ యావె సేవకుడు పడిపోయాడు? ఎలా బలహీనపడ్డాడు? ఎలా దిగజారిపోయాడు? అనే తప్పులు వెతకడం కన్నా వాళ్ళు చేసిన గొప్ప పనులు మనమూ చేయాలని ఎందుకు అనుకోరు? దావీదు ఊరియా భార్య దగ్గరకు వెళ్ళాడు గనుక నీవు వెళతానంటావు. సంసోను దెలీలా దగ్గర పడుకున్నాడు గనుక నీవు పడుకుంటానంటావు. అంతే గాని వాళ్ళు చేసిన యుద్ధాలు నీవు చేస్తావా? చెయ్యవు. వాళ్ళు తమ ఎలోహీం కొరకు పడిన బాధలు నీవు పడతావా? పడవు. మీకు ఏమైనా దమ్ము/శక్తి ఉంటే ఏలియాలా రాజీపడకుండా సేవచెయ్యండి; కానాను దేశం వేగుచూడడానికి వెళ్ళిన ఇశ్రాయేలు పెద్దల్లో 10మంది కనానీయుల తొడలు చూసి బెదిరిపోయారు, కాని యెహోషువ కాలేబులు యావె యొక్క బలాన్ని చూసారు. బాధ భారము ఉన్నవాళ్ళ తపన, వేదన ఒకరకంగా ఉంటే గట్టు మీద కూర్చుని, ఊరికే పోల్చుకుని హెచ్చించుకుని ఉప్పొంగడం గొప్ప కాదు. థియరీ వేరు ప్రాక్టికల్ జీవితం వేరు. అవ్వడానికి అందరూ ఇశ్రాయేలీయులే. గొల్యాతుతో మాత్రం యుద్ధం చేయడానికి దావీదుకే ధైర్యం ఉంది, అందరూ దావీదులు కాదు సుమా! అలాగే అందరూ పడవలోనే ఉన్నారు. పేతురు ఒక్కడే ఉరికాడు, చీవాట్లు తిన్నాడు. పడవలో ఉన్నవారందరూ గొప్పవిశ్వాసులని కాదు.. షద్రకు, మేషకు, అబేద్నెగోలే తిరుగుబాటుదారులు. అందుకే అగ్నిగుండంలో చావడానికి సాహసించారు. కాని ఎవరు యావె పక్షంగా ఉన్నారో తర్వాత తెలిసింది. రాజీపడలేనివాడే పేచీ పడతాడు. పేచీ పడితేనే గాని పైనుండి శక్తి రాదు. ఎంతోమందిని తన జ్ఞానంతో నోరుముయ్యించిన మెస్సీయ పిలాతు ఎదుట మాట్లాడలేదు. ఎందుకని? పిలాతుకి జవాబు చెప్పలేకనా? లేక పిలాతు ముందు భయపడినాడా చెప్పండి జవాబు? అలాంటిదే యెజెబేలు పట్ల ఏలియా చేసింది అంతే గాని యెజెబేలుకి జడిసి కాదు. తల నరికించుకోవడానికైనా ఇష్టపడ్డాడు గాని హేరోదియకి తలదించలేదు బాప్తీస్మమిచ్చే యోహాను. రాజీపడని ఏలియా ఆత్మ కలిగినవాడే. జడుపు, భయం, పిరికితనం, ప్రవక్తల పరిచర్య కలిగిన వారికి ఉండవు. ప్రవక్తల మాటలు, ఎలా ఉంటాయో చూద్దామా:

1. అగ్నితో కాల్చినట్లు ఉంటాయి.................................. యిర్మీయా 5:14, 23:29
2. సహింపజాలనట్లు ఉంటాయి.................................. ఆమోసు 7:11
3. విననొల్లనివాటిగాను, బాధకలిగించేవిగాను ఉంటాయి........... యిర్మీయా 18:18
4. కఠినమైన మాటలుగా ఉంటాయి.............................. 1రాజులు 14:6
5. బండను బద్దలుచేయు సుత్తివంటవి............................ యిర్మీయా 23:29
6. తిరుగుబాటుదారులకు యావె మాటలు అడ్డంగా ఉంటాయి...... హోషేయ 14:9
7. విమర్శలా ఉంటాయి......................................... యిర్మీయా 6:15, 1కొరింథీ 14:24
8. హృదయంలో మంట పుట్టిస్తాయి.............................. లూకా 24:32
9. కఠినమైనవి గనుక వినలేరు................................. యోహాను 6:60

నాల్గవ పేజీలో...

# అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండి

**ఆ దినమందు అనేకులు నన్ను చూచి– ఎలోహీం, ఎలోహీం మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు–నేను మిమ్మును ఎన్నడును ఎఱుగను; అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును.**

***మత్తయి 7:22***

నేడు క్రైస్తవ బోధకులనేకులు, తాము దయ్యాలు వెళ్ళగొడుతున్నాము, రోగులను స్వస్థపరుస్తున్నాము, అని సంబరపడిపోతూ తమనుతాము హెచ్చించుకొంటున్నారు. అయితే వీళ్ళెవరూ తనకు తెలియదని యషువ మెస్సీయ చెబుతున్నాడు. దీనికి కారణం ఏమిటంటే వీళ్లెవరూ ఆయన చేత పంపబడినవారు కాదు కాబట్టి. వీరు అక్రమకారులై యున్నారని వాక్యం సెలవిచ్చుచున్నది. వీరు అపవాదియైన సాతాను సంబంధులు. సాతాను అబద్ధానికి జనకుడు. వీనిచేత పంపబడినవారు కూడా అబద్ధాలను ప్రచారము చేసేవారే. అయితే వీరు సత్య సంబంధులుగా చెలామణీ అవడం చాలా ఆశ్చర్యకరమైన విషయము. వీరు గోధుమల మధ్య గురుగులవలె ఉన్నారు. పాలలో నీళ్ళు కలిసిపోయినట్టు వీరు అసత్యమును సత్యముతో కలిపి ప్రజలకు ఏదీ సత్యమో ఏది అసత్యమో తెలుసుకోలేనంతగా సత్యమును చెరిపి దానినే ప్రజలకు బోధిస్తున్నారు. దీనికి చాలా ఉదాహరణలున్నాయి. మచ్చుకు ఒకటి చూద్దాం. ప్రాచీన రోమన్‌లు సూర్యున్ని దేవునిగా పూజిస్తూ వారంలో మొదటి రోజున సూర్యున్ని ఆరాధించేవారు. మన తెలుగులో ఆదివారమంటాం. దీనిని ఆంగ్లములో <u>FIRST DAY</u> అనాలి. కాని Sunday అంటారు. కారణం ఇదన్నమాట. సర్వసృష్టికర్తయైన ఎలోహీం ఆరుదినములలో పనియంతయు పూర్తిచేసి ఏడవ దినమున విశ్రమించాడు. అదే విధంగా సర్వమానవాళి కూడా ఏడవ దినమున విశ్రమించాలి. ఆ దినమున ఆయనను ఆరాధించాలి అని ఖండితంగా ఆజ్ఞాపించాడు. ఈ విధంగా దాదాపు క్రీ.శ 330 వరకు ఆయనను ఆరాధించేవారందరూ ఏడవదినముననే విశ్రమించేవారు. అయితే ఆ తర్వాత సాతాను ప్రేరితులైన రోమన్ కేథలిక్ పోపు సూచనమేరకు కాన్‌స్టంటైన్ అనే రోమన్ చక్రవర్తి విశ్రాంతిదినమును మొదటి దినమునకు మార్పు చేస్తూ ఆజ్ఞ జారీ చేశాడు. ఆ తర్వాత క్రమక్రమంగా ఆయన నిజమైన నామమును, పండుగ కాలములను, ఆజ్ఞలు, కట్టడలను క్రమక్రమంగా మార్చివేశారు. ఈ విధంగా సత్యమైన వాక్యానికి అసత్యాన్ని జోడించి దానినే సత్యముగా బోధించుచున్నారు. నేటి కాలములో పరమతండ్రి తన సేవకుల ద్వారా సత్యమేదో, అసత్యమేదో ప్రకటింపజేస్తున్నా ఎవరూ వినడంలేదు. ఏదైతేనేమి అంతా బైబిల్‌లో ఉన్నదే కదా అని సరిపెట్టుకుంటున్నారు. ప్రియ సహోదరులారా! కడివెడు పాలలో గ్లాసు విషం కలిపి ఆ పాలు తాగమంటే ఎవరైనా త్రాగుతారా? ఒకవేళ త్రాగితే మరణిస్తారు కదా. అదే విధంగా సత్యమైన బోధకు చెవియొగ్గక, అసత్యపూరితమైన ఈ క్రైస్తవ బోధకుల మాటలకు మీరు చెవియొగ్గితే మీరు శిక్షకు పాత్రులౌతారు.

ప్రస్తుత యుగంలో సాతాను సేవకులు అనేకులు క్రైస్తవ బోధకులుగా చెలామణి అవుతున్నారు. పరమతండ్రిచేత పంపబడిన వారి ప్రవర్తన, గుణగణాలు వేరుగా ఉంటాయి. వీరు లోకములో ఉన్న భోగభాగ్యాలను తృణప్రాయంగా త్యజిస్తారు. సాతాను సేవకులైతే వీటికోసమే వెంపర్లాడతారు. వీటినిబట్టి సులువుగా సాతాను సేవకులను గుర్తించవచ్చు. ప్రవక్తయైన ఎలీషాను చూడండి. ఆయన ఏలియా చేత అభిషేకించబడకమునుపు పన్నెండు అరకలతో పొలం దున్ని వ్యవసాయం చేసేవాడు. అంతటి ఆస్థిగలవాడు ప్రవక్త ఉండుటకు పిలువబడగానే ఆ పొలాన్నంతటిని వదిలిపెట్టి పరమతండ్రిని వెంబడించాడు. పరమతండ్రి ఏయే పట్టణాలకు వెళ్ళి ఎవరెవరికి ఏమేమి చెప్పమన్నాడో ఆ ప్రకారమే ఎలీషా చెప్పేవాడు. పరమతండ్రి కృప చేత ఏది దొరికితే అది తిని తృప్తిపడ్డాడు. అంతేగాని అడ్డదారుల్లో సంపాదించుకోవడానికి ఎగబడలేదు. అటువంటి అవకాశం వచ్చినా దానిని తిరస్కరించాడు. సిరియా రాజైన బెన్హదదు సైన్యాధిపతియైన నయమాను కుష్ఠరోగమును పోగొట్టినందుకు నయమాను మణుగులకొద్దీ వెండి, వస్త్రాలు ఎలీషాకు ఇవ్వజూపగా ఎలీషా అంగీకరించలేదు. నయమాను ఎంత బలవంతపెట్టినా వాటిని స్వీకరించలేదు. ఇది ఎలోహీంనకు సేవ చేసే సమయముగాని, ద్రాక్షతోటలను, ద్రవ్యమును సంపాదించుకొనే సమయం కాదని చెప్పాడు. ఈనాటి క్రైస్తవ బోధకులెవరైనా ఈ మాట చెప్పగలరా? ఎంత సంపాదించుకున్నా ఇంకా కావాలంటారు. మామూలు దినములలో సంపాదించుకొన్నది సరిపోక ఇంకా సువార్త సభలు, ఉజ్జీవ సభలు, స్వస్థత కూడికలు పెడుతున్నాము చందాలివ్వండి అని సంఘస్తులను సతాయిస్తారు. ఈ మధ్య ఒక క్రైస్తవ బోధకుడు ఒక ఛానల్‌లో ప్రసంగిస్తూ–మీ పిల్లల పరీక్షల కోసం ప్రార్థించాము కాబట్టి మీ చందాలు మాకు పంపండి! అని అంటున్నాడు. ఎంత అందముగా అడుక్కోవడమో చూసారా, అంతకీ విశ్వాసులు తమకు మేలు కలిగినప్పుడల్లా ఈ అబద్ధబోధకులకు కానుకలు, మ్రొక్కుబళ్ళ రూపంలో ఎంతో డబ్బు సమర్పించుకొంటున్నారు. అయినా వీరికి తృప్తి కలుగుటలేదు. ఈ విధంగా రకరకాలుగా ఈ అబద్ధబోధకులు డబ్బుసంపాదించుకొని కోట్లకు పడగలెత్తుతున్నారు. డబ్బు ఎక్కువైనకొలదీ శరీరం సుఖం కోరుకుంటుంది. కాబట్టి కార్లు, బంగళాలు, పొలాలు, స్థలాలు సంపాదించుకొంటున్నారు. వీరికి బోరుకొట్టినప్పుడల్లా సువార్త పేరుతో విదేశాలు తిరుగుతారు. విదేశాలలో ఉన్న బోధకులు ఇక్కడకు దిగబడతారు. ఈ స్వదేశీ, విదేశీ బోధకుల లక్ష్యం డబ్బు సంపాదన, కీర్తి ప్రతిష్టలే కాని ఆత్మల రక్షణ ఎంత మాత్రం కాదు. వీళ్ళే సాతాను బంధకాలలో చిక్కి సాతానుకు ఊడిగం చేస్తుంటే వీళ్ళెక్కడ విశ్వాసులను సాతాను బంధకాలనుండి విడిపిస్తారు?

ఈమధ్య ఈ బోధకులకు పబ్లిసిటీ పిచ్చి పట్టుకొంది. చిన్న అయ్యగార్ల దగ్గర్నుండి పెద్ద అయ్యగార్లవరకు అందరూ టీ.వీలో కనబడాలని తహతహలాడేవారే. వీళ్ళ గురించి మా బ్రదర్ ఐజక్ గారు అంటుంటారు..“బ్రదర్! ఈ క్రైస్తవ బోధకులు పరలోకానికి నడిపించే నాయకులు కాదు, నరకానికి నిచ్చెనలాంటివారు. వీళ్ళను వెంబడించే వారందరూ తిన్నగా నరకానికే పోతారు.” అని చెప్పేవారు.(they are not leaders to lead to heaven, but ladders to hell). అంతేకాకుండా చాలా క్రైస్తవబోధకులు తమ పేరుముందు అపోస్తలులు, ప్రవక్తలు అని తగిలించుకుంటున్నారు. పరమతండ్రి చేత ఏర్పరచబడి, పరమతండ్రి యొక్క వాక్యమును ప్రకటించి, ఎన్నో మార్లు తమ వ్యతిరేఖులచేత దెబ్బలు, రాళ్ళదెబ్బలు, కొరడాదెబ్బలు తిని చెఱసాలలో పెట్టబడి చివరకు హతసాక్షులైన ఆ అపోస్తలులు ఎక్కడ? సుఖానుభవముతో జీవిస్తూ, ఏసీ రూముల్లో నిద్రిస్తూ, లగ్జరీ కార్లలో, విమానాలలో షికార్లు చేసే వీళ్ళెక్కడ? వాక్యము కోసం మరణించినవారు అపోస్తలులైతే వాక్యమును అడ్డంపెట్టుకొని సంపాదించుకునేవారు ఈ క్రైస్తవ బోధకులు. అసలు వీళ్ళకూ ఆ అపోస్తలులకు పోలిక ఏమైనా ఉందా? అయిన సిగ్గు లేకుండా అపోస్తలులు, ప్రవక్తలు అని పిలిపించుకుంటున్నారు. పంది ముక్కుకి బంగారు కమ్మి ఎలా ఉంటుందో వీరికి ఆ బిరుదులు అలా ఉంటాయి.

ఈమధ్య ఒక క్రైస్తవ బోధకుడు మొహం నిండా మేకప్పుతో, రోజుకో రకం సూటు వేసుకుని, నల్లని రంగు వేసుకుని నిగనిగలాడే జుట్టుతో ధగధగ మెరిసిపోతూ టి.విలో ప్రత్యక్షమవుతున్నాడు. ఈయన ఎక్కువ యరూషలేములో తిరుగుతూ, అక్కడ చారిత్రక విశేషాలు వర్ణిస్తూ ఉంటాడు. యరూషలేము, ఇశ్రాయేలు దేశంలో ఇతర ముఖ్య పట్టణములు, మరియు మన రక్షకుడైన యషువ మెస్సీయ జన్మించి సంచరించిన బెత్లెహేము, నజరేతు, బేతనీయ మొదలైన ప్రదేశములు, గలిలియ, మృతసముద్రాలు, యొర్ధానునది, అదేవిధంగా సీనాయి, హెబ్రోన్ మొదలగు పర్వతాలు వీటన్నిటిని గురించి మనకు వర్ణిస్తూ వివరిస్తూ ఉంటే మనం ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని పొందుతున్నాము. చాలామంది క్రైస్తవబోధకులు ఈ విధంగా ఇశ్రాయేలు దేశం తరచు సందర్శిస్తుంటారు. అయితే ఇంతకన్నా అతి ప్రాముఖ్యమైనవి, సమస్త మానవాళి తెలుసుకోవలసిన విషయాలు కొన్ని ఇశ్రాయేలు దేశంలో జరుగుతున్నాయి. వీటిని ఈ బోధకులు పరిశీలించరు. ఒకవేళ పరిశీలించినా వాటిని చెప్పరు. అవి ఏమిటంటే ఇశ్రాయేలీయులు ఎలోహీంఅయిన యావె యందు భయభక్తులు కలిగి ఆయనను మాత్రమే వారు ఆరాధిస్తారు. ఎలోహీం మోషే ద్వారా అనుగ్రహించిన ధర్మశాస్త్రములోని ఆజ్ఞలను, కట్టడలను వారు శ్రద్ధగా ఆచరిస్తారు. ఏడవదినమును పరిశుద్ధదినముగా యెంచి ఆరోజు వారి లోకపనులన్నిటిని కట్టిపెట్టి ఆ రోజు సమాజమందిరాలలో కూడుకొని యావెకు ప్రార్ధన చేస్తారు, ధర్మశాస్త్రగ్రంథాన్ని పఠిస్తారు. అదే విధముగా ధర్మశాస్త్రగ్రంథంలో వ్రాయబడినవిధంగా మొదటినెల పద్నాలుగు సాయంకాలం తేదీనుండి 21వ తేదీ సాయంకాలం వరకు పస్కా, పులియనిరొట్టెల పండుగలను, మూడవ నెలలో వారముల పండుగను, ఏడవనెల మొదటిదినంలో శృంగధ్వని, పదియవ దినం పాపముల నిమిత్తమైన ప్రాయశ్చిత్తార్థ దినంగాను, పదిహేను నుండి ఏడు దినములు పర్ణశాలల పండుగను వారు జరుపుకుంటారు. ఈ విధంగా వారు మోషే ద్వారా పరమతండ్రి వారికి ఆజ్ఞాపించినదంతయు వారు చేయుచున్నారు. ఎలోహీంయైన యావె తన స్వకీయ జనాంగమైన ఇశ్రాయేలీయులు తనయందు భయభక్తులు కలిగి తాను నియమించిన ధర్మశాస్త్రము ప్రకారం నడుచుకొనినయెడల వారిని సమస్త దేశములకంటె ఎక్కువగా ఆశీర్వదించి ఆయా దేశాలకు వారిని తలగా చేస్తానని వాగ్ధానం చేశాడు. ఇశ్రాయేలీయుల పొలములోను, పశువులలోను, అత్యధికంగా అభివృద్ధి పొందుతారని, తగిన కాలమందు వర్షాలు కురిపిస్తానని చివరకు తన ప్రజలను అందరికి అప్పిచ్చువారిని చేస్తానని వాగ్ధానం చేశాడు. ఆ వాగ్ధాన ఫలాన్ని నేడు మనం చూస్తున్నాము. ఎలోహీంనకు వ్యతిరేకంగా విగ్రహాలను పూజించి, ఆయన యొక్క ఉగ్రతకు బలై, బాధలుపడి, తమ మాన, ప్రాణ, సంపదను పోగొట్టుకొని తీవ్రమైన నిరాశలో మునిగిపోయిన ఇశ్రాయేలీయులను, ప్రవక్తలైన యిర్మీయా, జెఫన్యా మొదలగువారి ద్వారా వాగ్ధానం చేసిన విధంగా మరలా తన ప్రజలను ఎలోహీంయైన యావె వారి సొంతగడ్డకు తోడుకొని వచ్చాడు. ఎన్నో నాటకీయపరిస్థితులమధ్య 1948 సం॥లో స్వాతంత్ర్యాన్ని పొందిన ఇశ్రాయేలీయులు ఒక దేశంగా ఏర్పడ్డారు. బీడుబారిన తమ పొలాలను సాగుచేసి వాటిలో సిరులను పండిస్తున్నారు. అనతికాలంలోనే పశుపోషణలో, పారిశ్రామికంగా, సాంకేతికంగా, ఎంతో అభివృద్ధి సాధించారు. ప్రపంచానికే తలమానికం అయ్యారు. ఇదంతా వారు ఎలోహీం యైన యావెయందు భయభక్తులు, ఆయన ఆజ్ఞలను, కట్టడలను శ్రద్ధగా పాటించవలననే జరుగుచున్నది. అస్తమానం **“ఇశ్రాయేల్”** దేశానికి తిరుగుచున్న క్రైస్తవబోధకులు ఈ విషయాలన్ని గమనించట్లేదు. ఎంతసేపూ ఆ ప్రదేశాలు చూస్తూ, మనకు చూపిస్తూ కాలంగడుపుకొంటున్నారు. వీటివల్ల తాత్కాలికమైన నయనానందం తప్ప శాశ్వతమైన రక్షణ భాగ్యం కలుగదు. కాబట్టి క్రైస్తవబోధకులైనవారు ఈ విషయాన్ని గమనించండి. మీ సంఘసభ్యులను జ్ఞానవంతులుగా చేయండి. మనం కూడా ఎలోహీంయైన యావె యందు విశ్వాసముంచి, ఆయన కట్టడలను పాటించడం ద్వారా ఈ లోకంలో ఆశీర్వాదాన్ని, నిత్యజీవాన్ని పొందుకుంటామని చెప్పండి. కాని ఈ విధంగా ఒక్కరు కూడా చెప్పడంలేదు సరికదా వీరికి వ్యతిరేకంగా బోధిస్తున్నారు. మనకు ఇశ్రాయేలుకు సంబంధంలేదని వారు పాతనిబంధన పాటిస్తారని, మనం క్రొత్త నిబంధన పాటిస్తామని, ప్రస్తుతం కృపాకాలంలో ఉన్నాము గనుక ఆజ్ఞలు పాటించనక్కరలేదని, కేవలం విశ్వాసముంచితే చాలని ఇలా వంకర బోధ చేస్తున్నారు. మరి మనకు ఇశ్రాయేలీయులకు సంబంధం లేకపోతే మరి ఈ బోధకులందరూ యరూషలేము ఎందుకు వెళ్తున్నట్లు? అసలు మనమెవరం, వాళ్ళెవరు అని చూచినట్లయితే మనం (అన్యజనులు) సువార్త వలన యషువ మెస్సీయ నందు యూదులతో పాటు సమాన వారసులము, ఒక శరీరమందలి సాటి అవయవములును, వాగ్ధానములో పాలివారమై యున్నామన్న ఒక గొప్ప మర్మాన్ని అపోస్తలుడైన సౌలు ప్రకటిస్తున్నాడు. అంత దగ్గర సంబంధమును కాదని వాళ్ళకీ మనకు ఏ సంబంధం లేదని బోధిస్తూ మరలా ఇశ్రాయేల్‌కి తిరుగుతూ ఉండడం ఇది ఏరకమైన బోధో మీరు అర్థం చేసుకొండి. పాతనిబంధన ఇశ్రాయేలీయులకే, పైగా అది కొట్టివేయబడింది అంటూ అసత్యాన్ని ప్రకటిస్తున్నారు. నిజానికి మనకు పాత, క్రొత్త నిబంధన గ్రంథాలు అంటూ రెండు లేవు. ఒకసారి మీ కళ్ళు గ్రంథం అట్ట మీద పెట్టండి అక్కడ పరిశుద్ధ గ్రంథం అని వ్రాయబడి ఉంది. ఈ గ్రంథంలో పరమతండ్రి తన భక్తులైన అబ్రహాము, ఇస్సాకు, యాకోబు ఇంకా ఇతర భక్తులతో చేసిన నిబంధనలు ఉన్నాయి. అందులో ఎలోహీంయైన యావె యొక్క మాట ప్రకారంగా నడుచుకుంటామని ఇశ్రాయేలీయులు చెప్పినప్పుడు కోడెల యొక్క రక్తంతో మోషే ఇశ్రాయేలీయులతో చేసిన రక్త నిబంధన అతి ప్రాముఖ్యమైనది. అయితే వారు పాపం చేసినప్పుడు సర్వాధికారియైన యావె నరునిగా జన్మించి మానవాళిని పాపం నుండి విమోచించుటకు మ్రాను మీద తన నిర్దోషమైన రక్తం చిందించుట ద్వారా నిబంధన చేశాడు. దానితో పాపముల నిమిత్తం బలులు అర్పించవలసిన అవసరం ఇక లేకపోయింది. ఇప్పుడు అంతటా, అందరూ తమ పాపక్షమాపణల నిమిత్తం యషువ మెస్సీయనందు విశ్వాసముంచి, ఆయన నామములో బాప్తీస్మం తీసుకోవాలి. ఆ తర్వాత ఆయన ఆజ్ఞలను, కట్టడలను గైకొనాలి. తన స్వకీయ జనాంగమైన యూదులకు అన్యజనులకు మధ్యగల ద్వేషమనే గోడను కూల్చివేసి ఉభయులను సమాధానపరచి వారినిద్దరినీ ఐక్యముచేయుటకు ఎలోహీంయైన యావె తన రక్తంతో చేసిన క్రొత్త నిబంధన మొదటి నిబంధనకంటె అతిశ్రేష్ఠమైనది. అంతేగాని ఈ అబద్ధబోధకులు చెప్పుతున్నట్లు ఏదీ కొట్టివేయబడలేదు. ఈ లోకానికి సృష్టికర్త ఒక్కడే, అదే విధంగా పరిశుద్ధ గ్రంథం ఒక్కటే. విశ్వాసం ఒక్కటే, నిరీక్షణ ఒక్కటే, బోధ ఒక్కటే, బాప్తీస్మం ఒక్కటే. ఇది అపోస్తలుల మాట, బాట. ప్రతీ ఒక్కరు ఈ బాటతోనే, ఈ బాటలోనే నడవాలి. ఇశ్రాయేలు రాజును యావెకు హృదయానుసారుడైన దావీదు తన కీర్తనలో **“నీ వాక్యము నా పాదములకు జీవమును, నా త్రోవకు వెలుగైయున్నది”** అని సెలవిస్తున్నాడు. వాక్యానికి అంత ప్రాముఖ్యత ఇచ్చాడు కాబట్టే సాధారణ గొఱ్ఱెల కాపరియైన దావీదు ఇశ్రాయేలీయుల మీద రాజుగా నియమింపబడ్డాడు. ఆయన విశ్వాసముంచుచున్నమని చెప్పేవారెవరైనా వాక్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఆయనను వెంబడించుచున్నామని చెప్పే కోట్లాదిమంది క్రైస్తవ విశ్వాసులు వాక్యానికి కాకుండా వారి బోధకుల మాటలకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారు. ఈ బోధకులు బోధించేది వాక్యములో ఉన్నదో లేదో ఏ మాత్రం వీరు పరిశీలించరు. అసలు బోధకులే తమ బోధ వాక్యప్రకారం ఉందా? లేదా? అని పరిశీలించుకోరు. తత్ఫలితముగా ఈ క్రైస్తవబోధకులు, వారి విశ్వాసులు చీకటినే వెలుగని భ్రమించి ఆ చీకట్లోనే మగ్గుతున్నారు.

ప్రియ సహోదరీ సహోదరులారా! మీరందరు గ్రహించవలసిన విషయం ఏమిటంటే ఈ క్రైస్తవ బోధకులందరూ సాతాను సేవకులు. అపవాది ఎలా ప్రేరేపిస్తే అలా నడుచుకొనేవాళ్ళే ఈ బోధకులు. కనుక మీరు వీరి బోధనుండి వెంటనే బయటపడకపోతే చాలా ప్రమాదం. ఈ సాతాను మనుష్యులను అనేక మాయోపాయములచేత మోసం చేసి వారిని నిజమైన సృష్టికర్తయగు యావె నుండి దూరం చేయుచున్నాడు. వీడు లోకములో ఉన్న సంపదను ఎరగా వేసి వాటికి ఆశపడినవారిని తన చేతిలో బందీలుగా ఉంచుకొని వారిచేత తప్పుడు బోధలు, తప్పుడు రాతలు వ్రాయిస్తున్నాడు. వాడు సాక్షాత్తు ఎలోహీంయైన యావెకే వలవేశాడు. ఎలోహీం అయిన యావె శరీరధారిగా ఉన్నప్పుడు సాతాను ఆయనను శోధించుచూ తనకు మ్రొక్కితే ఈ లోక రాజ్యాలన్నీ ఆయనకు ఇచ్చేస్తానన్నాడు. అయితే పరమతండ్రి “నీ ఎలోహీం అయిన యావెకు మ్రొక్కి ఆయనను మాత్రమే సేవించాలి” అని బుద్ధిచెప్పాడు. అదే విధంగా ఆయనచేత పంపబడిన ఆయన శిష్యులు కూడా ఈలోక భోగభాగ్యాలను, పదవులను తిరస్కరించి నిరాడంబరంగా జీవించారు. కాని ఈ క్రైస్తవ బోధకులు డబ్బుకోసం, పేరుకోసం, పదవులకోసం వెంపర్లాడుతున్నారు. అసలు పరమతండ్రికి సేవ చేయడం అంటే ఆషామాషి వ్యవహారం కాదు. అది ఎన్నో శ్రమలతో కూడి ఉంటుంది. ఎన్నో కఠినమైన సవాళ్ళు ఎదుర్కోవాలి. ఎన్నో త్యాగాలు చేయాలి. అనుక్షణం ఎలోహీం మీద ఆనుకొని ఆయన మాటకోసం కనిపెట్టుకొని ఉండాలి. ఎలోహీం తనకు అనుగ్రహించినదానితో తృప్తిపడాలి. ప్రవక్తయైన మోషేను ఎలోహీం పిలిచినప్పుడు మోషే భయపడ్డాడు. తన కళ్ళు ఎదురుగా కఱ్ఱ పాముగా మారడం, తిరిగి కఱ్ఱగా మారడం, చేతికి కుష్ఠరావడం వెంటనే నయమైపోవడం వీటి ద్వారా యావె యొక్క శక్తిని ప్రత్యక్షంగా చూసికూడా ఆయన చెప్పిన విధంగా చేయడానికి భయపడ్డాడు. నేటి ఈ బోధకులు మాత్రం పరమతండ్రి పిలవకపోయినా తమను పిలిచి ఆయన సేవకు పిలిచాడంటూ అబద్ధాలాడి తమ కడుపు నింపుకోవడానికి సువార్త సేవకులంటూ బయలుదేరుతున్నారు. **“ఎలోహీంయైన యావెకు భయపడండి”** అని తమ విశ్వాసులకు చెబుతారుగాని వీళ్ళకేమాత్రం పరమతండ్రి అంటే భయంలేదు. అందుకనే అబద్ధాలు ఆడి, అక్రమాలకు పాల్పడి ఎంతో సంపద మూటకట్టుకుంటున్నారు. ఈ అబద్ధ బోధకులపదవీ వ్యామోహానికి అంతులేదు. ఆనాడు పరిశుద్ధాత్మ చేత నడిపింపబడి పరిశుద్ధాత్మ శక్తితో **“యషువయే మెస్సీయ”** అని లోకానికి చాటి అనేక అద్భుతాలు, సూచకక్రియలతో కూడిన తమ సేవతో భూలోకాన్ని తలక్రిందులుగా చేసిన ఆ గొప్ప అపోస్తలులు తమను తాము సహోదరులుగా పిలుచుకుంటే ఏమాత్రం పరిశుద్ధాత్మను గాని, దాని శక్తిని పొందలేని ఈ క్రైస్తవ బోధకులు రెవరెండ్లుగా, బిషప్పులుగా, ఆర్చిబిషప్పులుగా కార్డినల్స్ ఆఖరికి ఎలోహీంనకు ప్రతినిధులుగా (పోపులు)గా పిలిపించుకోవడానికి తహతహలాడుతున్నారు. ఒకనాడు రోమన్ కేథలిక్‌లకు మాత్రమే ఉన్న ఈ జాడ్యం అన్ని క్రైస్తవ సంఘాల బోధకులకూ పాకింది. అవును మరి! ఈ సంఘాలన్నిటికి తల్లి రోమన్ కేథలిక్ కదా! సహోదరులారా! ఎలోహీంయైన యావె కొద్దిమందియైన తన సేవకుల ద్వారా ఎన్నో ఆశ్చర్యకార్యాలు, అద్భుతాల ద్వారా ప్రజలను అసత్యమును నుండి సత్యమునకు చీకటి నుండి వెలుగులోనికి, మరణం నుండి జీవంలోనికి నడిపిస్తుంటే దీనికి వ్యతిరేకంగా అపవాదియైన సాతాను అనేకులైన అబద్ధబోధకులద్వారా ప్రజలను సత్యమునుండి అసత్యములోనికి, వెలుగులోనుండి చీకటిలోనికి, జీవంలోనుండి మరణంలోనికి నడిపిస్తున్నాడు. యషువ మెస్సీయ జీవాధిపతి అయితే మరణాన్ని తెచ్చిపెట్టే వాడు సాతాను. ఏ మాత్రం కల్మషం లేని పాపమంటూ ఎరుగని, ఏదేనుతోటలో పరమతండ్రి సాన్నిహిత్యంలో హవ్వతో హాయిగా కాలం గడుపుతున్న ఆదామును సాతాను తన కుయుక్తి ద్వారా హవ్వను మోసం చేసి తద్వారా ఆదాము హవ్వలు పాపము చేయుటకు కారణమయ్యాడు. వారికి మరణం వచ్చేలా చేసాడు. వాడు ఎప్పటికప్పుడు క్రొత్త క్రొత్త ప్రణాలికల ద్వారా బహుకుయుక్తిగా ప్రజలను మోసం చేస్తూ వారిని నిత్యనరకంలోనికి నడిపిస్తున్నాడు. ఇందుకుగాను వాడు తాను ఏర్పరచుకొన్న మనుష్యులకు భోగభాగ్యాలు సమకూరుస్తాడు. గొప్ప గొప్ప పదవులు తన సేవకులకు ఇస్తాడు. ఎందుకంటె సాతానే పెద్ద పదవీ వ్యామోహం కలవాడు. వీడి మితిమీరిన పదవీకాంక్ష వల్లనే పరమతండ్రి సన్నిధినుండి పాతాళానికి పడద్రోయబడ్డాడు. మరి సాతానుసేవకులైన ఈ క్రైస్తవబోధకుల పరిస్థితి అంతే కదా!

కాబట్టి సహోదరీ సహోదరులారా! ఈ క్రైస్తవ బోధకులు సున్నం కొట్టిన సమాధులు, గొఱ్ఱె చర్మం కప్పుకొన్న తోడేళ్ళు. వీరి బారినుండి బయటపడి మనకు సమృద్ధి జీవం నిచ్చుటకై మనకు ప్రాణం పెట్టి మంచికాపరియైన యషువ మెస్సీయ నొద్దకు రండి! యషువ మెస్సీయ వాక్యమై ఉన్నాడు. ఆ వాక్యము సత్యమైయున్నది. అటువంటి సత్యము మీకు కావాలంటే సత్యం కొరకు పోరాటం చేయుచున్న సహో. ఐజక్ గారిని సంప్రదించండి. సత్యసంబంధులుగా జీవించండి, యషువయే వాక్యము, యషువయే సత్యము. కాబట్టి సత్యమైన వాక్యమును తెలుసుకొని ఆ వాక్యప్రకారం జీవించండి. నిత్యజీవంలో ప్రవేశించండి. సర్వాధికారియు మన రక్షకుడైన యషువ మెస్సీయ మిమ్ములను సర్వసత్యములోనికి నడిపించును గాక! ఆమెన్

***– బ్రదర్ పి. రాజు***

**ఎడిటర్ నోట్**

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 50/– పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.

**Isaac E. Kusuma**
Online A/C No. **10664134898**
Bank Code 0885
SBI, Narsapur, W.G.Dt

**Isaac E. Kusuma**
Online A/C No.**ABG 0361-10025001028**
Bank Code 0361
Andhra Bank, Malikipuram

రెండవ పేజీ తరువాయి.......

10. బిగగొట్టబడిన మేకుల్లాంటివి....................................ప్రసంగి 12:11
11. గం[డ్రగొడ్డలి దెబ్బలా ఉంటాయి................................యిర్మీయా 51:20-23
12. అధికారంతో నిండి ఉండే మాటలు........................... మత్తయి 7:29
13. ధైర్యముతో నిండి ఉంటాయి.................................. అ॥కార్య 4:13, 26:26
14. దృఢముగా ఉంటాయి...........................................అ॥కార్య 18:5
15. సింహగర్జనలా ఉంటాయి......................................ఆమోసు 3:8
16. వధించి బద్దలుగొట్టేలా ఉంటాయి............................ హోషేయ 6:5
17. నిందించినట్లుగా ఉంటాయి....................................లూకా 11:45
18. హృదయం నొచ్చుకునేలా ఉంటాయి..........................అ॥కార్య 2:37
19. హృదయం నరికినట్లుగా ఉంటాయి........................... అ॥కార్య 5:33
20. మనస్సాక్షిచేత గద్దించబడేలా ఉంటాయి....................... యోహాను 8:9
21. కత్తిపోటు వంటిది.............................................న్యాయాధి 3:20,21

ఈ విషయం ఏలియా శిష్యుడైన ఏలీషాకి బాగుగా తెలుసును గనుకనే ఏలియాకు కలిగిన ఆత్మలో రెండు పాళ్ళు కావాలని కోరుకున్నాడు. ఏలియా ఎలాగైతే పిలవబడ్డాడో (2రాజులు 2:12) ఎలీషా అలాగే పిలవబడ్డాడు (2రాజులు 2:15) ఏలియా గొంగళి ధరించుకోగానే ఎలిషాకి అంత శక్తి వస్తే మెస్సీయను ధరించుకొనిన మనకు ఎంత శక్తి రావాలి? ఎందుకు మనం ఈ లోకంతో రాజీపడాలి? రాజీపడని ఏలియా ప్రవక్త వలె మనమంతా ఉండలేమా?

# మొదటి శతాబ్దము నుండి నేటివరకు

## బైబిల్ కాలమానములు

| | | |
|---|---|---|
| **04** | **BC** | బాప్తీస్మమిచ్చు యోహాను జననము...... |
| **04** | **BC** | 6 నెలల తర్వాత యషువ మెస్సీయ జననము.....(పర్ణశాలల పండుగ దినములు) |
| **02** | **AD** | అపోస్తలుడైన సౌలు తార్సులో జన్మించుట |
| **08** | **AD** | 12వ యేట యషువ మెస్సీయ పస్కాపండుగకు వెళ్ళుట (లూకా 2:42) |
| **27** | **AD** | 30వ సం॥రాన బాప్తీస్మము పొంది బోధ మొదలుపెట్టుట (లూకా 3:23, సంఖ్యా 4:23,30,34,38,43) |
| **31** | **AD** | యషువ మెస్సీయ మరణము........(పస్కా పండుగ దినము) |
| **31** | **AD** | పెంతెకోస్తు పండుగ దినము(అ॥కార్య 2:1) |
| **32** | **AD** | స్తెఫను హతసాక్షి అవ్వుట |
| **33** | **AD** | సౌలు మార్పు చెందుట, దమస్కు సమాజమందిరములలో బోధించుట. |
| **36** | **AD** | సౌలు యరూషలేము వచ్చుట (అ॥కార్య 9:26) |
| **36-40** | **AD** | సౌలు తన స్వదేశమైన తార్సులో ఉండుట (అ॥కార్య 9:29) |
| **40** | **AD** | బర్నబా సౌలును తీసుకొని వచ్చుట (అ॥కార్య 11:25 |
| **41** | **AD** | సిరియాలోని అంతియెకయ సమాజములో బర్నబా, సౌలు వాక్యపరిచర్య చేయుట(అ॥కార్య 11:26) |
| **42-43** | **AD** | అగబు ప్రవక్తద్వారా కరవు ప్రవచింపబడుట (అ॥కార్య 11:27-29) |
| **44-46** | **AD** | కరవుభత్యమును యరూషలేమునకు పంపుట (అ॥కార్య 11:29,30) |
| **48-49** | **AD** | అపోస్తలుడైన సౌలు మొదటి సంచార పరిచర్య: సౌలు, బర్నబా, మార్కు అను యోహాను. అ॥కార్య 13:1-14, 14:1-26 |
| **50** | **AD** | సున్నతిని గూర్చిన బేధమును గూర్చి యరూషలేము వెళ్ళుట (అ॥కార్య 15:1-35) |
| **50** | **AD** | అన్యజనులకు అపోస్తలులు వ్రాసిన మొదటి పత్రిక (అ॥కార్య 15:19-31) |
| **50-54** | **AD** | అపోస్తలుడైన సౌలు రెండవ సంచార పరిచర్య: సౌలు, సీల, తిమోతి, లూకా. అ॥కార్య 16:1-18, 18:24, 19:1-41) |
| **54-58** | **AD** | అపోస్తలుడైన సౌలు మూడవ పరిచర్య సౌలు లూకా, సొపత్రసు, అరిస్తార్కు, సెకెందు, గాయి, తిమోతి, తుకికు, త్రోఫిము, మొ॥గువారందరు అ॥కార్య 18:23, 20:3, 21:1-16 |
| **58-63** | **AD** | అపోస్తలుడైన సౌలు ఆఖరి పరిచర్య ప్రదేశములు సౌలు, లూకా, అరిస్తార్కు. అ॥కార్య 21:27, 28:1-32 |
| **45-50** | **AD** | యాకోబు పత్రిక వ్రాయబడినది |
| **49-52** | **AD** | గలతీ పత్రిక వ్రాయబడినది |
| **50** | **AD** | మత్తయి సువార్త వ్రాయబడినది |
| **51** | **AD** | 1థెస్సలోనీక పత్రిక వ్రాయబడినది |
| **51** | **AD** | 2థెస్సలోనీక పత్రిక వ్రాయబడినది |
| **56** | **AD** | 1కొరింథీ పత్రిక వ్రాయబడినది |
| **57** | **AD** | 2కొరింథీ పత్రిక వ్రాయబడినది |
| **57-58** | **AD** | రోమా పత్రిక వ్రాయబడినది |
| **60** | **AD** | లూకా సువార్త వ్రాయబడినది |
| **60** | **AD** | అ॥కార్యములు వ్రాయబడినది |
| **60** | **AD** | ఎఫెస్సీ పత్రిక వ్రాయబడినది |
| **60** | **AD** | ఫిలిప్పీ పత్రిక వ్రాయబడినది |
| **60** | **AD** | కొలస్సీ పత్రిక వ్రాయబడినది |
| **60** | **AD** | హెబ్రీయులకు వ్రాయబడినది |
| **60** | **AD** | ఫిలేమోను పత్రిక వ్రాయబడినది |
| **64** | **AD** | 1తిమోతి పత్రిక వ్రాయబడినది |
| **65** | **AD** | తీతు పత్రిక వ్రాయబడినది |
| **65** | **AD** | 1పేతురు పత్రిక వ్రాయబడినది |
| **66** | **AD** | 2పేతురు వ్రాయబడినది |
| **67** | **AD** | 2తిమోతి వ్రాయబడినది |
| **68** | **AD** | మార్కు సువార్త వ్రాయబడినది |
| **85-90** | **AD** | యోహాను సువార్త వ్రాయబడినది |
| **90-95** | **AD** | 1యోహాను పత్రిక వ్రాయబడినది |
| **90-95** | **AD** | 2యోహాను పత్రిక వ్రాయబడినది |
| **90-95** | **AD** | 3యోహాను పత్రిక వ్రాయబడినది |
| **95** | **AD** | ప్రకటన వ్రాయబడినది |
| **45-95** | **AD** | అపోస్తలులు హెబ్రీలో పత్రికలు వ్రాయుట **(యషువ మెస్సీయ)** |
| **100** | **AD** | యోహాను మరణము (ప్రకటన గ్రంథము) |
| **100-200** | **AD** | పత్రికలు గ్రీకులోకి తర్జుమా చేయబడుట **(ఈసోస్ క్రిస్టోస్)** |
| **1380** | **AD** | జాన్‌విక్లిప్ ఇంగ్లిష్‌లోకి వ్రాయుట **(ఈసోస్ క్రైస్ట్)** |
| **1611** | **AD** | కింగ్ జేమ్స్ వెర్షన్ ఇంగ్లిష్ బైబిలు వచ్చుట **(ఈసస్ క్రైస్ట్)** |
| **1611** | **AD** | ఈ 1611 బైబిలు తర్వాత వచ్చిన కె.జె.విలో **జీసస్ క్రైస్ట్** గా మార్పు చేసిరి |
| **1712** | **AD** | తెలుగు బైబిలు తర్జుమా మొదలుపెట్టుట |
| **1953** | **AD** | తెలుగు బైబిల్ బయటకు వచ్చుట **(యేసు క్రీస్తు)** |

– మొదటి శతాబ్దంలో మెస్సీయ శిష్యులు ఆయనను యషువ మెస్సీయ అని మాత్రమే పిలిచిరి, అని మాత్రమే వారి వ్రాతలలో వ్రాసిరి. తదుపరి గ్రీకులో ఆయన పేరు మార్చివేయబడినది. అటుతరువాత ఇంగ్లిష్‌లో అదేరీతిగా మార్చివేయబడినది. ఆఖరికి మన తెలుగు బైబిల్లో యేసుక్రీస్తుగా రూపాంతరము చెందినది. కాని వాస్తవంగా ఆయన పేరు యషువ మెస్సీయ మాత్రమే

*సేకరణ: – బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ*

# యావెజనునికి శోధనలు ఎలా వస్తాయి?

1. తన శరీరమును బట్టి.............................................. రోమా 7:18-25, హెబ్రీ 4:15
2. తన ఆలోచనలను బట్టి...........................................2సమూ 17:1-7
3. తనే ఒక అభ్యంతర కారణం కావచ్చేమో?.......................... మత్తయి 11:6
4. తన ఇంటివారు/రక్త సంబంధులను బట్టి........................... రోమా 9:3, మత్తయి 10:35-37
5. తను ప్రేమించిన భార్యను బట్టి....................................యోబు 2:9
6. తను ప్రేమించే తన బిడ్డలను బట్టి................................. 1సమూ 30:6, 2సమూ 16:11
7. పెద్ద అనుభవనీయులనే బోధకులనుబట్టి............................. 1రాజులు 13:18
8. సహవాసానికి వచ్చేవారిని బట్టి................................... యెహోషువ 9:9,10
9. సహోదరులను బట్టి...............................................యోహాను 7:3,
10. బాలాకు లాంటి మిషనెరీలనుబట్టి ...................................2పేతురు 2:16
11. తను నమ్మిన స్నేహితులను బట్టి.................................. యిర్మీయా 9:4
12. తన శిష్యులను బట్టి..............................................యోహాను 11:8
13. తన వివాహమును బట్టి.......................................... సంఖ్యా 12:1-2 న్యాయాధి 14:1-3,
14. తన వద్దకు సమీపించే వేషధారులను బట్టి...........................యెహోషువ 9:9,10
15. అదృష్ట-దురదృష్ట ప్రభావమును బట్టి............................. ప్రసంగి 5:13,14
16. శోధన సమయమును బట్టి ......................................మత్తయి 4:1-11, లూకా 4:1-13
17. తను ప్రేమించిన వ్యక్తి/వ్యక్తులనుబట్టి............................. కీర్తనలు 55:12-14
18. సమాజము/సంఘము అడ్డము తిరుగుటనుబట్టి....................... సంఖ్యా 14:1,2
19. తిరుగుబాటుదారులను బట్టి....................................... సంఖ్యా 16:1-6
20. తన స్వనీతినిబట్టి...............................................యోబు 32:1
21. తన స్వయంకృతాపరాధమును బట్టి...............................2సమూ 12:7-15
22. ఎలోహీం మాట వినకపోవుటనుబట్టి..............................1రాజులు 11:9-13,14,23,26
23. స్థిరపడి గర్వపడుటను బట్టి......................................2థెస్స 12:1
24. సౌందర్యం, తేజస్సు చూచుకొనుటనుబట్టి..........................యెహెజ్కేలు 16:15, 28:16, 33:13
25. శత్రువునుబట్టి................................................. మత్తయి 13:28

**మొ॥నవి స్వాభావికముగా వచ్చే శోధనలు. వాటికి పరిష్కారం లేఖనాల్లోనే ఉంది. గనుక ఆ శోదనలు జయించడం యావెజనునికి సులభమే. యావె ఆత్మ కలిగిన యావె సేవకుడు వీటికి భయపడడు, కంగారుపడడు, బెదరడు, కృంగడు. బైబిల్లో భక్తులను చూసుకొని ఆ విధంగా నడుచుకుని జీవించగలడు.**

# ప్రింటింగ్ స్పాన్సర్స్ కావలెను

ప్రియ పాఠకులకు షలోం. ఇదివరకు మనం ప్రింట్ చేసిన చిన్న కరపత్రములు చాలా చక్కగా ప్రజలలో పనిచేసినవి. వాటి ద్వారా అనేకమంది సత్యసంబంధులైన విశ్వాసులు, బోధకులు ఎంతో బలపడ్డారు, స్థిరపరచబడ్డారు. అంతేకాకుండా అనేకమందికి బహుబలమైన వాక్యం అందించే వారిగా అనుభవము సంపాదించారు. ఆఖరికి వారి బైబిళ్లలో ప్రసంగదీపికల్లా మన పత్రికలు ఉపయోగించుకుంటున్నారు. మనం ప్రింట్ చేసిన పత్రికలు తక్కువ మోతాదుల్లో ఉన్నప్పటికీ, వాటిని జెరాక్స్ తీసి పంచిన వారు ఎంతోమంది ఉన్నారు. వాక్యం ద్వారా ఎదిరించలేని తప్పుడు బోధకులకు వారు జెరాక్స్ తీసి పంపించి నోరు ముయ్యించిన సంఘటనలు ఎన్నో మనకు తెలుసు. గనుక వాటినన్నిటినీ మరలా మనం రీప్రింట్ చేయవలసి ఉంది. గనుక మీవంతు సహకారం అందించి వాటి రీప్రింట్ కొరకు మీరు సహాయపడవలసినదిగా కోరుచున్నాము. ఇదివరకు మనం ప్రింట్ చేసిన కరపత్రముల లిస్ట్ ఈ క్రింద పొందుపరుస్తున్నాము చూడండి. మీకు ఎవరెవరికి ఎన్నెన్ని పత్రికలు అవసరమో మాకు వ్రాయండి రీప్రింట్ అవ్వగానే మీకు పంపిస్తాము. ఈ పరిచర్యలో పాలుపొందు ప్రతీ ఒక్కొక్కరినీ పరమతండ్రియైన యావె (యషువ మెస్సీయ) అత్యధికముగా దీవించి ఆశీర్వదించును గాక!

**1. అబద్ధ బోధకుల ఆదివారం ఆరాధన**
**2. అబద్ధ బోధకుల గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే**
**3. అబద్ధ బోధకుల లెంట్ దినములు**
**4. అబద్ధ బోధకుల క్రిస్ట్‌మస్**
**5. అబద్ధ బోధకుల ప్రభురాత్రి భోజన సంస్కారము**
**6. అబద్ధ బోధకుల యేసునామము**
**7. అబద్ధ బోధకుల మట్టలాదివారము**
**8. అబద్ధ బోధకుల క్రొత్త సంవత్సరము జనవరి 1**
**9. అబద్ధ బోధకుల వాచ్‌నైట్ సర్వీస్ డిశెంబర్ 31**
**10. అబద్ధ బోధకుల పెండ్లి కాని పరిచర్యలు**
**11. అబద్ధ బోధకుల అపవిత్రనామములు**
**12. అబద్ధ బోధకుల బాప్తీస్మములు**
**13. అబద్ధ బోధకుల వాక్యంలో లేని దినములు**
**14. అబద్ధ బోధకుల సంస్థలు-సంఘాలు**
**15. అబద్ధ బోధకుల బైబిలు సొసైటీ-1**
**16. అబద్ధ బోధకుల త్రిత్వం-ద్విత్వం 1,2**
**17. అబద్ధ బోధకుల వితర్కవాదములు**
**18. అబద్ధ బోధకుల గుణలక్షణములు**
**19. అబద్ధ బోధకుల యహ్వ/య:వ: నామములు**
**20. అబద్ధ బోధకుల పెంతెకోస్తు సీవాన్ 6**
**21. అబద్ధ బోధకుల తెలుగు, ఇంగ్లిష్, గ్రీకు బైబిల్స్**
**22. అబద్ధ బోధకుల లూనార్ షబ్బాత్**
**23. అబద్ధ బోధకుల వాక్యంలోలేని పండుగలు**
**24. అబద్ధ బోధకుల బైబిల్స్ మరియు తప్పుడు తర్జుమాలు**
**25. అబద్ధ బోధకుల ఆశ్రమాలు, నాయకత్వం**
**26. అబద్ధబోధకులైన స్త్రీలు**
**27. అంత్యకాలంలో అబద్ధ బోధకులు ఎవరు?**
**28. ఎవడీ జయశాలి ప్రకటన 6:2?**
**29. సర్వజనులకు ఒక్కడే పరమాత్ముడు**
**30. బాప్తీస్మం అంటే ఏమిటి? ఏ నామంలో పొందాలి?**
**31. ఎవరీ రెవరెండ్లు?**
**32. ఆయన నిజమైన పేరేమో నీకు తెలియునా?**
**33. క్రైస్తవ సంస్థలు - యషువ మెస్సీయ సమాజము**
**34. అపోస్తలులు యూదులా లేక క్రైస్తవులా?**
**35. నిజమైన షబ్బాతీయుని నియమ నియామక కాలములు**
**36. యషువ మెస్సీయ సమాజములో నిజమైన సేవకులు ఎవరు?**
**37. యేసు నామము వారి మోసం**
**38. గల్ఫ్ దేశములో క్రైస్తవుల స్థితి**
**39. యషువ మెస్సీయ నిజమరణపునరుత్థాన దినములు అబీబ్ 14-17**
**40. యషువ మెస్సీయ జన్మదినము ఏతానీమ్ 15**
**41. మీసములు-గడ్డములు తీసివేయుట బోధకులకు తగునా?**
**42. ఆది అపోస్తలులకు యేసు క్రీస్తు నామము తెలుసా?**
**43. బైబిలు పండుగలు**
**44. ఆది అపోస్తలులు సమాజము మీకు తెలుసా?**
**45. యేసునామము వారలారా! మీరు పొందిన/ఇచ్చుచున్న బాప్తీస్మము వాక్యానుసారమేనా?**
**46. తెలుగు బైబిలు చరిత్ర**
**47. మీరు పొందిన బాప్తీస్మం వాక్యానుసారమేనా?**
**48. మీరు క్రైస్తవులా? అయితే ఇది మీకోసమే**
**49. ఆది అపోస్తలులు-నకిలీ అపోస్తలులు**
**50. ప్రభుదినము ఆదివారమా? శనివారమా?**

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved